సూర్య
నేటి దినపత్రిక
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,28 డిశంబర్ 2023


# జనవరి 3న సీఎం జగన్ రాక




- కళాక్షేత్రం, స్కేటింగ్ రింక్, ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం
- పించను పెంపు ఇక్కడి నుంచే ప్రారంభం
- ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి
- కమిషనర్ తో కలిసి అభివృద్ధి పనుల పరిశీలన

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జనవరి మూడో తేదీన జిల్లా కేంద్రం కాకినాడ రానున్నారని సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. వైయస్సార్ పెన్షన్ కానుక ను రూ.3 వేలకు పెంపుదల చేసే కార్యక్రమంతో పాటు వివిధ అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. బుధవారం ఆయన కమిషనర్ నాగ నరసింహారావు ఇతర అధికారులతో కలిసి సీఎంతో ప్రారంభించనున్న రాగిరెడ్డి వెంకట జయరాం కుమార్ కళాక్షేత్రాన్ని, స్కేటింగ్ రింక్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశలవారీగా పింఛన్ సొమ్మును పెంచుతామని ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం ఉన్న 2,750ల నుంచి రూ 3,000లకు పెంపుదల చేసే కార్యక్రమాన్ని కాకినాడలో ప్రారంభిస్తారన్నారు. అలాగే ముత్తా గోపాలకృష్ణ వారధి ( కొండయ్యపాలెం ఫ్లైఓవర్ ), రూ.20 కోట్లతో నిర్మించిన రాగిరెడ్డి కళాక్షేత్రం, రూ.ఏడు కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన స్కేటింగ్ రింక్ ను కూడా సీఎం ప్రారంభిస్తారన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన అధికారులతో సమీక్షించారు.కమిషనర్ నాగ నరసింహారావు మాట్లాడుతూ సీఎం ప్రారంభించనున్న కళాక్షేత్రం, స్కేటింగ్ రింగ్ ప్రగతిని ఎమ్మెల్యే ద్వారంపూడికి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్మార్ట్ సిటీ ఎస్ఈ ఎం.వెంకటరావు, కన్స్ట్రక్షన్ మేనేజర్ కామేశ్వర్, ఇతర అధికారులు ఉన్నారు.

# గతేడాదితో పోలిస్తే తగ్గిన నేరాల సంఖ్య



- గంజాయి, మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- నో యాక్సిడెంట్ జోన్ వ్యవస్థ ఏర్పాటు
- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** గత ఏడాది 2022తో పోలిస్తే ఈ ఏడాది 2023లో నేరాల సంఖ్య సుమారు 18 శాతం తగ్గినట్లు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తెలిపారు. అలాగే వచ్చే 2024 సంవత్సరంలో తప్పు చేసిన వారికి శిక్ష పడుతుందని ప్రజలకు నమ్మకం కలిగించడం, పిడి చట్టం, బహిష్కరణ ద్వారా రౌడీ మూకలపై కఠిన చర్యలు తీసుకోవడం, 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం, రోడ్డు ప్రమాదాలు నివారణకు కార్యాచరణను, ఇంటి దొంగతనాలకు సంబంధించి నివారణ, దొంగలించబడిన సొత్తును రికవరీ చేసుకోవడం ప్రాధాన్యతగా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. 2023 డిసెంబర్ 31వ తేదీని, 2024 జనవరి 1వ తేదీ నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ప్రమాదాలు లేకుండా నిర్వహించుకోవాలని ఎస్పీ సతీష్ కుమార్ ఆకాంక్షించారు.బుధవారం కాకినాడ నగరంలో ఉన్న జిల్లా పోలీసు కార్యాలయంలో సతీష్ కుమార్ 2023 వార్షిక నివేదికను విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు అవగాహన కార్యక్రమాల వల్ల నాటు సారాను ధ్వంసం చేయడం వారిపై కేసులు పెట్టి ఉక్కుపాదం వంటివి మోపడం వల్ల నేరాల సంఖ్య 2022లో కంటే 2023లో తగ్గిందన్నారు. 2022లో 8549 కేసులు నమోదు కాగా 2023లో 7019 కేసులు నమోదైనట్లు తెలిపారు. దీంతో 2022 తో పోలిస్తే 18 శాతం కేసులు తగ్గుదల పట్టాయన్నారు. రోడ్డు ప్రమాదాలు బారిన పడే ప్రదేశాల వద్ద సేఫ్టీ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి మరణించే వారి సంఖ్య కూడా తగ్గిందన్నారు. మధ్య అక్రమ రవాణాకు సంబంధించి మల్లవరం గ్రామాల చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 702 పేకాట, కోడిపందాలు కేసుల్లో 2655 మందిని అరెస్ట్ చేసి వారి నుండి 42 లక్షల 70వేల 208 రూపాయల సొత్తుతో పాటుగా 45 కోడిపుంజులు, 134 వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నో యాక్సిడెంట్ వ్యవస్థను ఏర్పాటు చేసి అక్కడ బ్లాక్ స్పాట్లను ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే ఎస్సీ, ఎస్టీ నేరాలపై 2022తో పోలిస్తే 2023లో 38 శాతం కూడా తగ్గాయన్నారు.

2022లో 32 హత్యలు నమోదు కాగా 2023 లో 21 హత్య కేసులు నమోదయ్యాయన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారి సంఖ్య పెరిగిందని 2022లో 4412 కేసులు నమోదు చేయగా 2023లో 10,505 కేసులు నమోదు నమోదు చేశామని, సుమారు 139 శాతం పెరిగిందన్నారు. కేసుల గురించి మాట్లాడుతూ కోడిపందాలు, పేకాట గంజాయి వంటి అమ్మేవారిపైన, నిర్వహించే వారిపై చర్యలు చేపట్టి పీడీ యాక్ట్ను నమోదు చేయడమే కాకుండా వాటి నుండి దూరం చేసేందుకు ఎన్నో అవగాహన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి మొదలైన అరెస్ట్ చేసి వారి నుంచి 35 వాహనాలను 2,069 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ చెప్పారు.ప్రతీ సోమవారం తమ జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. వివిధ కేసుల్లో స్వాధీన పరుచుకున్న 391 వివిధ వాహనాలను వేలం వేసి ప్రభుత్వానికి 64లక్షల 66వేల 260రూపాయలను సమకూర్చామన్నారు. ఇంకా పోలీస్ అవగాహన ద్వారా ప్రజల్లో చైతన్యం నేరాల తగ్గింపునకు కృషి చేస్తున్నట్లు ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. సెల్‌ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు ఆదుకోవాలని సదుద్దేశంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో మోబి ట్రాక్ అనే ఈ కార్యక్రమానికి పోలీసులు శ్రీకారం చుట్టుగా మొత్తం ఐదు విడతల్లో ఒక కోటి 84 లక్షల 5వేల విలువగల 1,080 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు ఇచ్చామని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ పి.శ్రీనివాస్, కాకినాడ డిఎస్పీ పి.మురళీకృష్ణారెడ్డి, పెద్దాపురం డిఎస్పీ కే.లలితా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి రూరల్‌లో వైసీపీ విజయ పతాకం ఎగరవేయాలి



- జగనన్నకు గిఫ్ట్‌గా ఇవ్వాలి
- గెలుపే లక్ష్యంగా అడుగులు వేయండి
- శాటిలైట్ సిటీవైఎస్ఆర్సిపిపార్టీకార్యాలయంను ప్రారంభించిన చందన్ నాగేశ్వర్.....

**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** రాజమండ్రి రూరల్ శాటిలైట్ సిటీ 'బి' బ్లాక్, కరెంట్ ఆఫీస్ ఎదురుగా వైసీపీ కార్యాలయం ప్రారంభోత్సవ సభలో పార్టీ శ్రేణులకు పిలుపు రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో వైసీపీ విజయభేరి మ్రోగించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సుశిక్షితులైన సైనికులుగా పనిచేయాలని రాష్ట్ర పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పిలుపునిచ్చారు. బుధవారం రాజమండ్రి రూరల్ శాటిలైట్, సిటీ 'బి' బ్లాక్, కరెంట్ ఆఫీస్ ఎదురుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని చందన నాగేశ్వర్ చేతులమీదుగా వైఎస్ఆర్సిపి రాష్ట్రకార్యదర్శి గిరిజాలబాబు, రాజమండ్రి రూరల్ జెసిఎస్ ఇంచార్జ్, తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తాటికొండ విష్ణుమూర్తి,రాష్ట్ర బీ.సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను ప్రారంభింపజేశారు. పార్టీ కార్యాలయంలో సమావేశపు హాలును రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ప్రారంభించారు. కార్యాలయ ప్రాంగణంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి చందన నాగేశ్వర్ మాట్లాడుతూ..మనం ఆవిష్కరించిన పార్టీ జెండా ఏ విధంగా రెపరెపలాడుతోందో అదే మాదిరిగా రానున్న ఎన్నికలలో కూడా రాజమండ్రి రూరల్ నియోజకవర్గములో వైసీపీ విజయ పతాకం రెపరెపలాడాలని అన్నారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపైనా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన ఈ నాలుగున్నర ఏళ్లలో ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టారని. ఏపీలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక సీఎంజగన్ తన అసమాన ప్రతిభ, రాజకీయ పరిజ్ఞానంతో ఈ నాలుగున్నర ఏళ్ళల్లో అద్భుతమైన పాలన అందజేశారన్నారు. ఒక వైపు సంక్షేమ యజ్ఞం, మరో వైపు అభివృద్ధితో అభివృద్ధిదిశగా రాష్ట్రాన్ని పరుగులు పెట్టించారనరు. అన్ని రంగాలలో గణనీయమైన, విప్లవాత్మకమైన మార్పులు, అభివృద్ధి చేసి చూపారని చందన వివరించారు. సమర్థవంతమైన పాలనకు సరైన నిర్వచనం జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకే కాకుండా యావత్ భారతదేశ ప్రజలనూ అబ్బుర పరిచేలా చేశారన్నారు. ఏపీలో జగన్ ఎలా ప్రజారంజక పాలన అందిస్తున్నారో తెలుసుకోవాలన్న ఆసక్తి దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలకు కల్పించారన్నారు. అది నిజమైన నాయకత్వ లక్షణమని, ఒకర్ని చూసి పాలన, హామీలు ఇవ్వడం కాకుండా తనదైన ముద్రతో యావత్ భారతదేశం మన రాష్ట్రాన్ని చూసేలా చేసిన సమర్థుడైన నేత మన సీఎం జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.పార్టీ కార్యాలయం పార్టీ శ్రేణులందరికీ ఒక ఇల్లు వంటిదని అన్నారు. మనందరి లక్ష్యం పార్టీని పటిష్టపరచడమేనని, పంతాలు పట్టింపులు, వర్గవిభేదాలకు తావివ్వకుండా కలిసికట్టుగా వైసీపీ విజయానికి కృషి చేద్దామని అన్నారు. మీ అందరి సహకారం చాలా అవసరమని అన్నారు. పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. చందన నాగేశ్వర్ సమక్షంలో రజకుల సంఘం నుంచి 150 మంది కార్యకర్తలు , అధిక సంఖ్యలో మహిళలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోచేరారు.చందననాగేశ్వర్ పార్టీ కండువా వేశారు. ఈ కార్యక్రమంలో శాటిలైట్ సిటీ వైఎస్ఆర్సిపి నాయకులు రూ%శీ%కాని రమణమ్మ, బొమ్ము శ్రీను. కాకరపల్లి అప్పారావు. బత్తిన అప్పారావు. సఫారీనాయుడు,కడవనోల్లువెంకటరమణారావు. పగడం లక్ష్మణరావు. రూ%శీ%కాని రవికుమార్. పుచ్చ గోవింద్ రెడ్డి. పుచ్చ ప్రసన్న కుమార్ రెడ్డి. కాకూర్తి మురళి. దండంగి రామకృష్ణ శ్రీనివాస్. పొట్నూరి ప్రతాప్. గొర్రెల రమణ. మీగడ గంగాధర్ రావు. జుత్తుగా శ్రీను. కంటిపూడి పద్మ. ఎంవివి సత్యనారాయణ. తదితర వైఎస్ఆర్సిపి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలు సాధనకై యు.టి.ఎఫ్.ధర్నా



**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న చింతూరు మండల కేంద్రములోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఎదురుగా బుధవారం నాలుగు మండలాల్లో ఉన్న ఉపాధ్యాయులు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తాలుకా స్థాయి ధర్నా చేపట్టడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి పి.కిష్టయ్య మాట్లాడుతూ పి.అర్.సి. 30 నెలల బకాయిలు, డి.ఎ. ఏరియల్స్ బకాయిలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, సరెండర్ లీవ్, పి.ఎఫ్. లోన్స్, పి.ఎఫ్.పార్ట్ ఫైనల్ పేమెంట్స్, ఎ.పి.జి.ఎల్.ఐ.లోన్స్, పార్ట్ ఫైనల్ పేమెంట్స్, సి.పి.ఎస్.ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన వాటా సుమారు 2,500 కోట్లు బకాయిలు ఉంది అని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు ఇవ్వాలని జీ.వో.ఉన్నా, ప్రభుత్వం ఆ ప్రకారంగా చెల్లించడం లేదని తెలిపారు. తక్షణమే పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించాల్సి ఉంది అని డిమాండ్ చేశారు. అలాగే సిఐటియు మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సుజాత సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్ష/ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగన్నాథపురంలో 'నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడ సిటీలో అందరి నోట '



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటీ జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముత్తా శశిధర్ ఆదేశాలతో నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడ సిటీలో అందరి నోట కార్యక్రమం జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ ఆధ్వర్యంలో జగన్నాథపురం చిన్నమార్కెట్ ప్రాంతంలో బుధవారం జరిగింది.నాదెండ్ల మనోహర్ తవ్వుతున్న కొద్దీ పుట్టలు పుట్టలుగా వెలుగులోకి వస్తున్న అవినీతి చూస్తుంటే ఈ వై.సి.పి. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అక్రమాలలో విక్రమార్కుడిలాగ కనపడుతున్నాడన్నారు. వీళ్ళతీరు చూస్తుంటే అసలు రాష్ట్రాన్ని పాలిస్తున్నారా, దోచుకుని కోట్ల రూపాయలు పోగేసుకుంటున్నారా అనిపిస్తోందన్నారు. అసలు ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు చూస్తారన్న స్పృహ ఉందా లేక నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. కనీసం మానవత్వం లేకుండా పిల్లల స్కూలు బ్యాగ్గుల్లోను, వేసుకునే షూలలోను కూడా చేతివాటం తెలుసుకున్న ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, అక్షయ దుర్గాప్రసాద్, దొరబాబు, బస్వాని నాగబాబు, మందపాక దుర్గాప్రసాద్, ముల్లపూడి శివాజీ యాదవ్, మల్లాడి నంద కుమార్,వరిపల్లి ప్రసాద్, చోడిపల్లి సత్యవతి, దారపు శిరీష, రచ్చ ధనలక్ష్మి, తన చింతల రమ్య, చింత దుర్గ మరియు జనసేన నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

# విద్యార్థిని విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లు పంపిణి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** విద్యావ్యవస్థలో వినూత్నమైన మార్పులు తీసుకొస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను అందజేయాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష మేరకు జరుగుతున్న ట్యాబ్స్ పంపిణిలో భాగంగా బిక్కవోలు మండలం మెళ్ళూరు గ్రామం స్థానిక శ్రీ చవ్వాకుల పెదభూలోకం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని పి.లక్ష్మి అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమం అత్యంత కోలాహలంగా జరిగింది.ఈ సందర్భంగా బిక్కవోలు మండల పరిషత్ అధ్యక్షులు కె.జ్యోతిర్మయి సత్తిబాబు, జడ్పిటిసి సభ్యులు ఆర్.పద్మావతి అప్పాజీ, మెళ్లూరు గ్రామ సర్పంచ్ పి.సత్య సాయిరాం, వైస్ ప్రెసిడెంట్ కె.ఆనంద్ చేతుల మీదుగా మెళ్ళూరు జిల్లా పరిషత్ మరియు ఆరికరేవుల ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజుస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్స్‌ని అందజేసారు. ఈ సందర్భంగా నాయకులు కె.సత్తిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యారంగానికి చేస్తున్న సేవ ప్రపంచవ్యాప్తంగా ప్రసంశలు పొందుతుందని కొనియాడారు.అనంతరం రొంగల అప్పాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సదుపాయాలు కలుగజేస్తుందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ పి.సత్యసాయిరామ్ మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ పట్టిందని పేర్కొన్నారు. వైస్ ప్రెసిడెంట్ కె.ఆనంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పరిపాలనలో విద్యారంగం సువర్ణ యుగంగా పరిగణించవచ్చని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి.లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం సమకూర్చిన ఈ బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్యూలను వారి ప్రతిభను మరింత మెరుగుపరుచుకొనుటకు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 8వ తరగతి విద్యార్థిని చల్లా ఆదిత్య సత్య శ్రీజ నిధి ఆంగ్లంలో అనర్గళంగా ప్రసంగించి సభికుల మన్ననలు పొందింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురు నాగేశ్వరరావు, మోడరన్ జూనియర్ కాలేజీ అకడమిక్ అడ్వైజర్ చల్లా శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, విద్యా కమిటీ చైర్మన్లు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు జనసేన సహాయం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** దివ్యాంగులను జనసేన ఆదుకుంటుందని జనసేన నగర పార్టీ నాయకులు స్పష్టం చేశారు. కాకినాడ నగరంలో దివ్యాంగులు అనుభవిస్తున్న బాధలను వారు తెలుసుకొని వారికి బట్టలతోపాటు కొంత నగదును సహాయంగా అందించి వారికి ఆసరాగా నిలిచారు. కాకినాడ కొండయ్యపాలెంలో నివసిస్తున్న దివ్యాంగులు గాంగేయుల వీర వెంకట సత్యనారాయణ, గారపాటి నాగేశ్వరరావులతోపాటు కొయ్య లోవరాజు, వై సత్య భవాని శంకర్, జి సత్యనారాయణలకు నగర జనసేన పార్టీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆదేశాలతో దివ్యాంగుల కార్యక్రమ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చోడిశెట్టి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ఈ సహాయాన్ని బుధవారం అందించారు.

ఈ సందర్భంగా సహాయం అందుకున్న దివ్యాంగులు గాంగేయుల, గారపాటిలు మాట్లాడుతూ తమకు నెలకు వైద్య ఖర్చులు నిమిత్తం సుమారు 3వేల రూపాయల నుండి 5వేల వరకు ఖర్చు అవుతుందని తాము లోపం ఉన్నందువల్ల ఏ పని చేసుకోలేకపోతున్నామని జన సైనికుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన జనసేన నాయకులు వారు చెప్పిన విషయాలను విని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, ఇతర నాయకులకు తెలియజేస్తామని బదులిచ్చారు. దివ్యాంగులకు జనసేన అండగా ఉంటుందని వారు భరోసా కల్పించారు. అనంతరం వారికి బట్టలు, నగదును శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో బహుకరించారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు రామిరెడ్డి నగేష్, గద్దం దుర్గాప్రసాద్, ముమ్మిడి గంగాధర్, రాయుడు దేవి, గుజ్జు రాజేష్ రెడ్డి, నిమ్మకాయల కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్లు ధర్నా



- ఎమ్మార్వోలకు వినతి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆశా వర్కర్స్ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు కాకినాడ అర్బన్‌లో అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మార్వోలకు అర్బన్ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి టెంట్ దగ్గరికి వచ్చి ఆశా వర్కర్ లందరూ మద్దతు తెలియజేసి అంబేద్కర్ విగ్రహం సెంటర్ దగ్గర నుండి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో వారికివినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, నార్ల ఈశ్వరి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ ఈరోజుకి 16 రోజులుగా సమ్మెలో ఉన్నా, ప్రభుత్వం చర్చలకు పిలిపించి అవమానించడం, బెదిరించడం, సమ్మె విరమించాలని చెప్పడం, విఫలం చేయడం దారుణం అన్నారు. దున్నపోతు మీద వర్షం కురిసిన చందంగా మొండివైఖరిగా వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు. ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని మరియు కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ధరలు చూస్తే ఆకాశాన్ని ఉంటాయి కానీ జీతం మాత్రం పెరగడం లేదని విచారం వ్యక్తం చేశారు. ధరలకు అనుగుణంగా స్కీం వర్కర్ లందరికీ కనీస వేతనం అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62 కు పెంచాలని, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల పట్ల ప్రభుత్వము మొండి వైఖరిని విడనాడి, అంగన్వాడి సమస్యలు వెంటనే పరిష్కార దిశగా ఆలోచించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుబండి చంద్రావతి, ఆశ వర్కర్స్ నాయకులు ఎం.భారతి, కృప, రేవతి, మీనాక్షి, ఉమా, నాగలక్ష్మి, వేణి, రాణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరాలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామగ్రామానా ఉచిత వైద్య శిబిరాలు జరుగుతున్నాయి. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ శిబిరాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. పిఠాపురం మండలంలోని చిత్రాడ, ప్రత్తిపాడు మండలంలోని కత్తిపూడి, తొండంగి మండలంలోని పెరుమాళ్లపురం గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలను చేసి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు వివరించారు. ప్రతిరోజూ పాటించాల్సిన ఆహార నియమాలు, జీవన శైలిలో చేసుకోవాల్సిన మార్పులు, వ్యాయామం, ప్రాణాయమం ప్రాధాన్యాలను ప్రజలకు తెలియజేశారు. తద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 33వ డివిజన్‌లో జనసేన 'ముస్లిం సచార్ యాత్ర'



**కాకినాడ,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇన్‌ఛార్జ్ ముత్తా శశిధర్ ఆలోచనలతో బుధవారం 33 డివిజన్ రాఘవేంద్ర స్ట్రీట్, కామేశ్వరనగర్ ప్రాంతంలో జనసేన ముస్లిమ్ సచార్ యాత్ర డాక్టర్ బాబు ఆధ్వర్యంలో జరిగినది.ఈ ప్రాంతంలోని ముస్లిం ప్రజలతో డాక్టర్ బాబు కలిసి సంభాషించారు. ఈయాత్రలో ఎండి. మెయినుద్దీన్ మాట్లాడుతూ ముస్లింల జీవన విధానంలో అన్నదమ్ములు, అక్క చెల్లెల్లు అందరు ఉమ్మడిగా ఉంటుంటారని దీనివల్ల కరెంటు వినియోగం పరిధి దాటడం వలన వీరికి వివిధ ప్రభుత్వ పథకాలలో చోటు దక్కడం లేదని ఆవేదన తెలియచేస్తున్నారనీ ఇది పూర్తిగా ఈ వై.సి.పి ప్రభుత్వం ఆడుతున్న కపట నాటకం అని అన్నారు. ఈ వై.సి.పి ప్రభుత్వం కళ్ళుండీ కబోదిలా ముస్లిం సోదరీమణులకు ఒంటరి మహిళ పథకంలోను, షాదీము బారక్ పథకంలోను అన్యాయం చేస్తోందన్నారు. ఎన్నిసార్లు తాము ఈ ధ్రుతరాష్ట్ర ముఖ్యమంత్రికి మొరపెట్టుకున్నా ఫలితంలేదనీ, చెవిటోడు ముందు శంఖం ఊదినట్లు ఉందన్నారు. తమ పార్టీ ముస్లిం వర్గాల అభ్యున్నతికి అన్ని విధాలా తోడు ఉంటామని తమ నాయకుడు పవన్ కళ్యాణ్ లోగడ చెప్పిన విషయాన్ని ఈ సచార్ యాత్ర ద్వారా మరొక్కసారి గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ మొయినుద్దీన్, ఎస్.కె. కాశ్మూర్, ఎస్.కె. షమీర్, షేక్ ఇమాం, సయ్యద్ బాజీ, ఎస్.కె బషీర్, దారపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ బాలరాజు పుట్టినరోజు వేడుకలు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** సర్పంచ్ జల్లి బాలరాజు పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అమలాపురం పార్లమెంటరీ టిడిపి ఎస్సీ నాయకులు చిన్నం బాలవిజయరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు పుల్లేటికుర్రులో జరిగాయి. ఈ సందర్భంగా జల్లి బాలరాజు చేత కేకును కట్ చేయించి స్వీట్లు పంచారు. అనంతరం పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీరా రవి, ఆకెళ్ళ సూరిబాబు, గల్లా అశోక్, నూకపేయి చిన్న, నేదునూరి వెంకటరమణ బాబు, మోకా శ్రీను, అంకం విగ్నేశ్వరరావు, బొట్టు బంగారం, బీర ప్రకాష్‌రావు, గోసంగి సత్యనారాయణ, కుర్రాకుల బాబులు, గుత్తుల హనుమంతు, జొన్నాడ సూర్యరావు, వక్కలంక బుల్లియ్య, చందన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమ్మెను ప్రారంభించిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వి.వెంకటేశ్వర్లు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం ఎటపాక తాసిల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు రిలే దీక్ష చేపట్టారు. ఈ దీక్షను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వి.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. వీఆర్ఏలకు పే స్కేలు తెలంగాణ కన్నా అధికంగా అమలు చేయాలని, ఖాళీగా ఉన్న విఆర్ఓ పోస్టులను వీఆర్ఏల చేత భర్తీ చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల డిఏలు 2018 జూన్ నుండి జీతంతో కలిపి ఇవ్వాలని ఇలా నాలుగు ప్రధానమైన డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె పిలుపులో భాగంగా ఎటపాక వీఆర్ఏలు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు జి.హరి, సిఐటియు ఎటపాక బాధ్యులు ఆకిశెట్టి రాము, సిపిఎం మండల కార్యదర్శి ఐవి పాల్గొన్నారు.

# టౌన్ హాల్ సేవలు ప్రశంసనీయం - ద్వారంపూడి





**కాకినాడ, మేజర్ న్యూస్ :** సేవా కార్యక్రమాలు నిర్వహణలో కమిటీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని నగర శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక టౌన్‌హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పేదలకు దుప్పట్లు పంపిణీ చేసేకార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టౌన్ హాల్ కమిటీ సభ్యులందరూ స్నేహభావంతో కలిసి మెలిసి ఉంటూ సమాజానికి అనేక సేవా కార్యక్రమాల రూపంలో ఇతోధికంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. విద్యా వైద్య క్రీడా విభాగాలతో పాటు స్కాలర్ షిప్ రూపంలో పేద విద్యార్థులను ఆదుకోవడం గొప్ప విషయమని అభినందించారు. కమిటీ సభ్యుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు ప్రముఖ వైద్యుల సూచనలను కూడా అందించే కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు. క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం చలికాలంలో వందలాదిమంది ప్రజలకు నాణ్యమైన దుప్పట్లను అందించడంలో కమిటీ తీసుకుంటున్న శ్రద్ధ పలువురు సంస్థలకు మార్గదర్శకంగా ఉంటుంది అనడంలో సందేహం లేదన్నారు. దశాబ్దాల చరిత్ర కలిగిన టౌన్ హాల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో కమిటీ మరియు సభ్యులు తీసుకుంటున్న శ్రద్ధ ప్రశంసనీయమని ద్వారంపూడి అన్నారు. శాసనసభ్యులు చంద్రశేఖర రెడ్డిని టౌన్ హాల్ కమిటీ అధ్యక్షులు జి.సత్యనారాయణమూర్తి (నానాజీ), కార్యదర్శి పాబోలు చినపున్నయ్య లు ఘనంగా సత్కరించారు. కార్యదర్శి పాబోలు చినపున్నయ్య మాట్లాడుతూ 150 సంవత్సరాల చరిత్ర కలిగిన టౌన్ హాల్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని వివరించారు. వేసవి కాలంలో చలివేంద్రంతోపాటు జాతీయ స్థాయి క్రీడల పోటీల నిర్వహణకు కూడా ఆతిధ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. బుధవారం సుమారు 350 మందికి సుమారు లక్ష రూపాయలు విలువ చేసే దుప్పట్లు, పళ్ళు, బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగిందనిచెప్పారు. టౌన్ హాల్ సోషల్ సర్వీస్ కమిటీ చైర్మన్ శేఖర్ మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో ఈ దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని, సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జీ.వై. రఘునాథ్ (రఘు), సంయుక్త కార్యదర్శి వి.వి. సుబ్రహ్మణ్యేశ్వర రావు (మాస్టర్), కోశాధికారి ఎం.సూర్యనారాయణ రాజు (రవిరాజు), కార్యవర్గ సభ్యులు బచ్చు శివప్రసాద్, బసవ ప్రసాద్, బచ్చు శేఖర్, ఎం.సత్యనారాయణ (బాబు), నెక్కంటి శ్రీనివాస్, పి.రామచంద్ర రాజు, పి.వి.వి.ఎస్.ఎన్. సతీష్, సుసర్ల సుబ్రహ్మణ్యం. పూర్వాధ్యక్షులు బామిరెడ్డి, వెత్స ఆనంద్, నున్న దొరబాబు, జె.సత్యనారాయణ (జెఎస్ఎన్) తో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## రేచర్లపేటలోని అరుంధతి కాలనీలో జనసేన 'ప్రజాచైతన్య పోరాటం'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో దూలపల్లి ఉమ ఆధ్వర్యంలో రేచర్లపేటలోని అరుంధతి కాలనీలో ప్రజాచైతన్య పోరాటం యాత్ర బుధవారం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తూ ఈ వై.సి.పి. ప్రభుత్వం అన్యాయాలపై ప్రజలను జాగృతం చేసారు. ఈ ముఖ్యమంత్రి పాలనలో దళితుల బ్రతుకులకు భరోసా లేదనీ, ప్రచారానికి మాత్రం జగనన్న భరోసా, రైతు భరోసా లాంటి నినాదాలు మాత్రం అపరిమితమని విమర్శించారు. ఒకవేళ మేము చెబుతున్నది నిజం కాకపోతే గుంటూరు జిల్లా దగ్గర దళిత యువకుడిపైన జరిగిన దౌర్జన్యానికి ఏమి సమాధానం చెపుతారని డిమాండ్ చేసారు. దళితులపై దాష్టీకాలు, అత్యాచారాలు చేస్తూ తిరిగి నిస్సిగ్గుగా సాధికార యాత్రలు జరిపే ఈ వై.సి.పి. ప్రభుత్వ కుటిల రాజకీయాన్ని జనసేన పార్టీ ఖండిస్తోందన్నారు. ప్రజా చైతన్యమే ఈ దుర్మార్గ పాలనకి సమాధానమని ఆ దిశగా తాము కృషిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటి సహాయ కార్యదర్శి కాంటా రవిశంకర్, పచ్చిపాల మధు, బండి సుజాత, మరియు, దీప్తి, రమణమ్మ, ఉమా, సోనీ ఫ్లోరెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## 1.10 లక్షల దరఖాస్తుల రాక

- ఏఈఆర్ఓ సీతాపతి రావు
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ–2024 లో భాగంగా ఫారం 6,7,8 ద్వారా ఇప్పటివరకు కాకినాడ సిటీ నియోజకవర్గ పరిధిలో లక్ష పదివేల 343 దరఖాస్తులు వచ్చాయని సిటీ నియోజకవర్గ ఏఈఆర్ఓ, తహశీల్దార్ సీతాపతిరావు చెప్పారు. సవరణ ప్రక్రియ ప్రగతిపై స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఏఈఆర్ఓలు, పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సీతాపతిరావు మాట్లాడుతూ ఇతర నియోజకవర్గాలతో పోలిస్తే కాకినాడ సిటీలో మూడు రెట్ల దరఖాస్తులు వచ్చాయన్నారు. బిఎల్వోలు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది సహకారంతో 97,971 దరఖాస్తులను పరిష్కరించామని చెప్పారు. 11,565 దరఖాస్తులను తిరస్కరించామన్నారు. సుమారు 767 దరఖాస్తులను ఇంకా పరిష్కరించాల్సి ఉందన్నారు. ఓటర్ల జాబితాలో సవరణల కోసం పెద్దఎత్తున దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం దరఖాస్తుల స్వీకరణకు గడువును ఈ నెల 12వ తేదీ వరకు పెంచిందన్నారు. ఓటర్ల తుది జాబితాను జనవరి 22వ తేదీన ప్రచురిస్తారన్నారు. సమావేశంలో ఏఈఆర్వో లు మురళీకృష్ణ, జాన్ బాబు, రావూరి వెంకటేశ్వరరావు ( వైఎస్ఆర్సిపి), తుమ్మల రమేష్ (టిడిపి) అప్పారావు (బిఎస్పి) తదితరులు పాల్గొన్నారు.

## 9 మంది ఎస్సైల బదిలీ

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లాలో తొమ్మిది మంది ఎస్సైలను బదిలీ చేస్తూ ఎస్పీ సతీష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్‌లో ఉన్న ఎం.వి.వి. రవీంద్రబాబు కాకినాడ వన్‌టౌన్ ఎస్సైగా నియమితులయ్యారు. అక్కడ పని చేస్తున్న శోభన్ బాబును పెదపూడి బదిలీ చేశారు. పెదపూడిలో పని చేస్తున్న రామారావు కరప బదిలీ అయ్యారు. కరప ఎస్సైగా ఉన్న ఎన్.రామకృష్ణను గండేపల్లిలో నియమించారు. అక్కడ పని చేస్తున్న వై.గణేష్ కుమార్ ను కాకినాడలో వీఆర్‌లో ఉంచారు. వీఆర్‌లో ఉన్న ఎ.బాలాజీకి గొల్లప్రోలులో పోస్టింగ్ లభించింది. ఆ స్థానంలో పనిచేస్తున్న వినయ్ ప్రతాప్‌ను కాకినాడలో వీఆర్‌లో ఉంచారు. సర్పవరంలో పనిచేస్తున్న వి.మౌనిక సామర్లకోటకు, ఎన్.సతీష్ బాబు పెద్దాపురానికి బదిలీపై వెళ్లనున్నారు.

## పేదలకు దుప్పట్లు, భోజన వితరణ




**కాకినాడ, మేజర్ న్యూస్ :** కూడు, గూడు లేని నిరుపేదలు చలికాలంలో పడుతున్న ఇబ్బందులు గుర్తించి నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ద్వారా దుప్పట్లు, భోజన వితరణ చేయడం జరిగిందని ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు వెల్లడించారు. అమలాపురం వాస్తవ్యులు కందుకూరు సిరి గౌడ్ జన్మదినం సందర్భంగా బొర్రా రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండపాక సుబ్బు, ఐడియల్ కాలేజ్ శీలం శ్రీనివాస్ చేతుల మీదుగా అన్న జనార్ధన్ కేరేజ్ ద్వారా బుధవారం 592వ రోజు పేదలకు దుప్పట్లు, భోజన వితరణ జరిగింది. మండపాక సుబ్బు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పేదల పక్షపాతి అన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో పనిచేసి వచ్చే 2024లో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చూడడం ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర నిధులు పక్కదారి పట్టించడం వల్లే 4 నెలలుగా సమగ్రశిక్షా ఉద్యోగులకు అందని జీతాలు

- సమగ్రశిక్ష ఉద్యోగుల సహనాన్ని పరీక్షించొద్దని హెచ్చరిక
- హామీ మేరకు రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ - ఎనిమిదో రోజుకు చేరిన నిరవధిక సమ్మె





**కాకినాడ, మేజర్ న్యూస్ :** పంజాబ్, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల వలె ఆంధ్రప్రదేశ్లో విద్యాశాఖలో పనిచేసే సమగ్రశిక్షా కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, పార్ట్ టైం విధానాన్ని రద్దు చేసి మినిమం టైం స్కెల్ ప్రకారం వేతనాలను చెల్లించాలని, సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ కాకినాడ డీఈవో కార్యాలయం వద్ద 8 రోజులుగా సమ్మెచేస్తున్న సమగ్రశిక్షా ఉద్యోగులు ధర్నా నిర్వహించి ఇంచార్జ్ డీఈవో జి.నాగమణి మరియు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా జేఏసీ అధ్యక్ష, కార్యదర్సులు ఎం.చంటిబాబు, సత్యనాగమణి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ సర్వశిక్ష అభియాన్ నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం 60% నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 40% బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా గత పదేళ్లనుండి కేటాయించలేదని, కేంద్రం ఇచ్చే నిధులను సైతం జగన్ ప్రభుత్వం పక్కదారి పట్టించడం వల్లే ఈరోజు సర్వశిక్ష అభియాన్ సంక్షోభంలో కూరుకుపోయి అందులో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నాలుగు నెలల నుండి వేతనాలు కూడా చెల్లించలేని పరిస్థితి వచ్చిందని విమర్శించారు. 2014 ముందు పని చేసే కాంట్రాక్టు ఉద్యోగులు అందర్నీ రెగ్యులర్ చేసేందుకు జగన్ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలలో 2005 నుండి పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎందుకు లేరని ప్రశ్నించారు. తక్షణం రాష్ట్రవ్యాప్తంగా సమగ్రశిక్షలో పనిచేసే 25 వేల మంది ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని లేని పక్షంలో సమ్మె పోరాటాన్ని ఉధృతం చేయడం మినహా మరొక మార్గం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న మా పట్ల ప్రభుత్వం వ్యవహరించే తీరుని మా విద్యార్థులు కూడా గమనిస్తున్నారని, మా సమస్యలు పరిష్కరించకపోతే మీ రాజకీయ భవిష్యత్తు కూడా దెబ్బతింటుందని హెచ్చరించారు. తక్షణం సర్వశిక్షా ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర నాయకత్వంతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బుధవారం కార్యక్రమానికి జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు పి.వి.వి. మహాలక్ష్మి, ఏ.లోవరాజు, సహాయ కార్యదర్సులు జి.నారాయణ, శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పి.రాజు, ఎం.గంగాధర్, రాధాకృష్ణ తదితరులు నాయకత్వం వహించారు.

## జెఎన్టీయుకెను సందర్శించిన ఆశ్రమ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు





కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ ఆశ్రమ్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 11 మరియు 12వ తరగతి విద్యార్థులు విజ్ఞాన యాత్రలో భాగంగా బుధవారం జెఎన్‌టియుకె యూనివర్శిటీని సందర్శించారు. విజ్ఞాన యాత్రలో భాగంగా విద్యార్థులు గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారిని, రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, డైరెక్టర్‌లను కలిసి యూనివర్శిటీ ద్వారా అండర్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ మరియు పిహెచ్‌డి విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు, విద్యాపరంగా మరియు సాంకేతికంగా చేపడుతున్న కార్యక్రమాలు తదితర అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ విద్యార్థులు తాము ఏర్పరుచుకున్న లక్ష్యాలపై దృష్టి సారించి మక్కువ పెంచుకోవాలని సూచించారు. కెరీర్ గైడెన్స్, నైతిక విలువలు, స్పోకెన్ ఇంగ్లీష్‌పై పట్టు సాధించడం, ఉపాధ్యాయుల కౌన్సిలింగ్‌తో పాటు తల్లిదండ్రుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఆన్‌లైన్ లెర్నింగ్ & డిస్టెన్స్ లెర్నింగ్ (ఓడిఎల్) డైరెక్టర్ ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ కెరీర్ గైడెన్స్, మోటివేషన్ క్లాస్‌లు ఇవ్వడం ద్వారా విద్యార్థులను ఉత్తేజపరిచారు. అనంతరం విద్యార్థులు యూనివర్శిటీ క్యాంపస్ కళాశాలలోని విభాగాలు, ప్రయోగశాలలు, యూనివర్శిటీ పరీక్షల విభాగం, ఇన్నోవేషన్ డిజైన్ సెంటర్‌లను సందర్శించి అక్కడ చేపడుతున్న విద్యాపరమైన ప్రయోగాలలు, పరీక్షల నిర్వహణా తీరు తదితర అంశాలను డైరెక్టర్‌లను మరియు విభాగాధిపతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఆశ్రమ్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.టి.అగస్టిన్, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ పి.సావిత్రి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ చైర్మన్ గృహాన్ని ముట్టడించిన అంగన్వాడీలు

- ఎండలోనే బైఠాయించి నిరసన



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేపడుతున్న ఆందోళనలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. మంగళవారం రాష్ట్ర మంత్రులతో జరిగిన చర్చలు విఫలం కావడంతో యూనియన్ల పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అందరు అధికార పార్టీ ఎమ్మెల్యే లు, మంత్రుల గృహాలను ముట్టడించి నిరసనలు తెలిపే కార్యక్రమాల్లో భాగంగా పెద్దాపురం నియోజక వర్గ పరిధి లోని అంగన్వాడీలు సామర్లకోట పట్టణం లోని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజక వర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి దవులూరి దొరబాబు గృహాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. తొలుత స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం సెంటర్ నుంచి ప్రదర్శనగా అంగన్వాడీ దొరబాబు గృహానికి చేరుకోగా వారిని పోలీసులు అడ్డగించేందుకు ప్రయత్నించారు. అయినా అంగన్వాడీ బెదరక వారి ప్రదర్శన కొనసాగించి హౌసింగ్ చైర్మన్ దొరబాబు గృహానికి చేరుకున్నారు. అనంతరం వారు ఇంటిముందు బైఠాయించి నిరసన తెలిపారు. అయితే హౌసింగ్ చైర్మన్ ఇంటిలో లేరని, విజయవాడ వెళ్లినట్టు పోలీసులు తెలిపినా అంగన్వాడీ వారి నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ న్యాయమైన డిమాండులు పరిష్కారం కోసం నేటికి 16 రోజులుగా ఆందోళనలు చేపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదన్నారు. చర్చల పేరుతో ఇప్పటి వరకు నాలుగుసార్లు మంత్రులు పిలిచి తమను అత్యంత దారుణంగా అవమాన పరిచారన్నారు. తాము చేస్తున్న ఆందోళనలు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ దృష్టికి వెళ్లలేదని మంత్రులు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దానితో నేరుగా ఎమ్మెల్యే లకు, మంత్రులకు తమ గోడు వినిపించు కునేందుకు ఇలా వారి ఇళ్లను ముట్టడించే కార్యక్రమాలను చేపడుతున్నట్టు చెప్పారు. ఇకపై తమ యూనియన్ నాయకులతో చర్చలు జరిపితే ఆ చర్చల్లో ముఖ్యమంత్రి జగన్ హాజరు కావాలని నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికే తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకుంటే తమ ఉద్యమాన్ని మరింత ఉధృతంగా చేస్తామని నాయకులు హెచ్చరించారు. కాగా అంగన్వాడీ వారి నిరసనలు మధ్యాహ్నం వరకు కొనసాగించారు. ఈ నిరసనలు పెద్దాపురం నియోజక వర్గ సీఐటియు నాయకులు డి క్రాంతి కుమార్, అంగన్వాడీ నాయకులు దాడి బేబీ, అమల, వరలక్ష్మి, టీ నాగమణి, ఎస్తేరు రాణి, కుమారి, స్నేహ, వర కుమారి, వసంత, లలిత, టి ఎల్ పద్మ తదితరులు పాల్గొని నాయకత్వం వహించారు.

## ఘనంగా రాములవారి రాపత్తు ఉత్సవం



**ఎటపాక,మేజర్ న్యూస్ :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి అధ్యయనోత్సవాలలో భాగంగా బుధవారం పురుషోత్తపట్నంలోని నమ్మక మండపం వద్దకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారు రావలసి ఉండగా, ఆలయ ఈవో రమాదేవి నిరాకరించడం జరిగింది. అటువంటి క్రమంలో పురుషోత్తపట్నంలోని ప్రజలందరూ కూర్చొని ఒక నిర్ణయం తీసుకొని వాళ్ల ఊరిలోనే ఉన్న రాములవారి ఉత్సవ విగ్రహాలను రాపత్తు సేవలో ఘనంగా రంగవల్లికల మధ్యలో నుంచి టపాసులు పేలుస్తూ జై శ్రీరామ్ అని పలుకుతూ భక్తుల యొక్క నినాదాలతో ఊరేగింపుగా సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ దగ్గర నుంచి వేస్ట్ ల్యాండ్ మీదుగా పురుషోత్తపట్నం రామాలయానికి తీసుకు వెళ్లడం జరిగింది. అనంతరం అక్కడ ఘనంగా స్వామివారికి పూజలు నిర్వహించి, సంస్కృతిక కార్యక్రమాలను కూడా భక్తుల కోలాహాలు మధ్య నిర్వహించడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న ఇద్దరు పిల్లలకు ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి సాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం భక్తులందరూ కూడా తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## పందిరి వీధిలో పోలీసులు 'పరివర్తన'



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలం పందిరి వీధి గ్రామంలో బుధవారం పోలీసులు పరివర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తూహీన్ సిన్హా ఆదేశాలు మేరకు రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ అడహళ్లి పర్యవేక్షణలో సిఐ వాసా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రంపచోడవరం ఎస్ ఐ మోహన్ కుమార్ పందిరి వీధిలో గ్రామంలో పరివర్తన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మోహన్ కుమార్ మాట్లాడుతూ గంజాయి అడ్డదారుల్లో రవాణా చెయ్యడానికి యువత సహాయ పడుతున్నారని, ఇది మంచిది కాదన్నారు. గంజాయి రవాణాలో పడి యువకులు వారి జీవితాల్ని పాడు చేసుకుంటున్నారని, ఉ విషయం నిరూపించబడితే పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలోని పోలింగ్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. రాబోయే ఎన్నికలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం అడిషనల్ ఎస్ఐ ఎం.ఆర్.కె. రాజు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవస్వామి ఆలయ హుండీ లెక్కింపు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవ గోపాలస్వామి, ఉమాకమండలేశ్వర స్వామి ఆలయ హుండీలను లెక్కించారు. తనిఖీ అధికారి జి.సత్యవం ప్రసాద్ ఆధ్వర్యంలో జగన్మోహిని కేశవస్వామి హుండీ తెరచి లెక్కిం చగా 3 నెలల కాలానికి రూ. 4,40,591లు, ఉమా కమండలేశ్వర స్వామి హుండీలను తెరచి లెక్కించగా 3 నెలల కాలమునకు రూ. 1,65,580 అలు సమకూరాయి. ఈ లెక్కింపు కార్యక్రమంలో జడ్పిటిసి బోనం సాయిబాబా, ఈవో కృష్ణ చైతన్య, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
గురువారం
28 డిశంబర్ 2023


## రోడ్డు ప్రమాదంలోని మృతుల కుటుంబాలకు జనసేన ఆర్థిక సాయం



**దేవరపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని దుద్దుకూరు గ్రామానికి చెందిన పోలమాటి నరేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. అలాగే గుండెపోటుతో మరణించిన ప్రత్తిపాటి సురేష్ కుటుంబాలకు జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు చేతుల మీదుగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. సువర్ణ రాజు మాట్లాడుతూ ఆ ఇరువురి కుటుంబాలకు కుటుంబ పెద్దలను కోల్పోయిన కుటుంబాలకు భరోసా ఇస్తూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో మీకు జనసేన పార్టీ నేను తోడుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుద్దుకూరుజనసేన పార్టీ అధ్యక్షుడు సంభ బాల శ్రీనివాస్, వీర మహిళ సలాది వేణుమాధవి, మండల నాయకులు పోపోలు ప్రదీప్, గ్రామ గౌరవ అధ్యక్షుడు పాపోలు సురేష్ , కార్యదర్శి షేక్ రఫీ, సంబ మోహన్, సాంబ శరత్ చంద్ర, పోలుమాటి విక్రాంత్, టిడిపి గ్రామ అధ్యక్షులు కంటిపూడి సుబ్బారావు , వార్డ్ మెంబర్ ముళ్ళపూడి పుల్లారావు, టిడిపి సీనియర్ నాయకులు ముళ్ళపూడి దొరబి చౌదరి మరియు పార్టీల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రామానుజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ టాలెంట్ పరీక్షలో శ్రీసోమేశ్‌కు ప్రథమ స్థానం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామానుజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మాథమాటిక్స్ లైబ్రరీ, మాథమాటిక్స్ మ్యూజియం ద్వారా నిర్వహించిన 34వ జాతీయ గణిత టాలెంట్ సెర్చ్ కాంపిటీషన్ నందు మోడరన్ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న జి.శ్రీసోమేష్ రామచంద్రపురం పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి.రావు తెలిపారు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ ప్రతిభకు మరింత పదును పెట్టె ఈ పరీక్షలు విద్యార్థులను భవిష్యత్‌లో విజేతలుగా నిలుపుతాయని పేర్కొన్నారు. విజేత సోమేశ్‌కు హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి, హెడ్ మాస్టర్ ఎం.చిట్టిబాబు, మోడరన్ స్టాఫ్, విద్యార్థినీవిద్యార్థులు అభినందనలు తెలిపారు.

# సివిల్స్, గ్రూప్స్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**– ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** సివిల్ సర్వీసెస్, గ్రూప్ 1, గ్రూప్ 2 శిక్షణకు ఎంపికైన గిరిజన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోర్ పేర్కొన్నారు. స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్లో సివిల్ సర్వీసెస్, గ్రూప్1, గ్రూప్2 శిక్షణకు ఎంపికైన గిరిజన యువతీ యువకులకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, డీఎఫ్ఓ జి.జి. నరేంద్రన్, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్, గ్రూప్1, గ్రూప్2 ఉద్యోగాలు పొందేందుకు సరైన శిక్షణ అవసరమని, ఐటీడీఏ ద్వారా గిరిజన యువతీ యువకులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన వారికి 9 నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణకు ఎంపికైన గిరిజన యువతీ యువకులు ప్రతీరోజు అధ్యాపకులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలు, గ్రూప్1,2 ఉద్యోగాలు పొంది, రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ శిక్షణకు సంబంధించిన మెటీరియల్ తమిళనాడు రాష్ట్రం నుండి రంపచోడవరం డిఎఫ్ఓ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ శిక్షణకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. సివిల్ సర్వీసెస్, గ్రూప్ 1,2 శిక్షణ 21 ఫస్ట్ సెంచరీ ఐఏఎస్ సొసైటీ కె.ధరణి, కోఆర్డినేటర్ బి.వి.ఎ.శ్రీకాంత్ ద్వారా శిక్షణ 9 నెలలపాటు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. శిక్షణకు వచ్చిన గిరిజనులకు వసతి సౌకర్యం, భోజన సౌకర్యం, మరుగుదొడ్లు ఏవిధంగా ఉన్నవి ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. శిక్షణ పొందే గిరిజన యువతీ యువకులను పర్యవేక్షించే విధంగా ఐదుగురు సిబ్బందిని, అదేవిధంగా ఫిజికల్ డైరెక్టర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.డిఎఫ్ఓ జి.జి. నరేంద్రన్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఈ శిక్షణకు ఎంపికైన గిరిజన యువతీ యువకులు చాలా అదృష్టవంతులని, అదేవిధంగా తాను సివిల్ సర్వీసెస్ కోచింగ్ తన సొంత ఖర్చులతో ఢిల్లీలో శిక్షణ తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలోని గిరిజన యువతీయువకులకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో ఈ శిక్షణ ఏర్పాటు చేశారని, ఈ శిక్షణకు ఎంపికైన గిరిజన యువతీ యువకులు ఒక్కరోజు మానకుండా 9 నెలలపాటు పూర్తిస్థాయిలో శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని, సివిల్ సర్వీసెస్, గ్రూప్1, 2 ఉద్యోగాలు పొందే విధంగా ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.శిక్షణకు సంబంధించిన మెటీరియల్ ఇంకా అవసరమైతే ఏర్పాటు చేయడం జరుగుతుందని డిఎఫ్ఓ పేర్కొన్నారు. ఈ డివిజన్‌లో ప్రస్తుతం నలుగురు సివిల్ సర్వీసెస్ అధికారులు ఉన్నామని తెలిపారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈ శిక్షణకు ఎంపికైన గిరిజన యువతీయువకులు తొమ్మిది నెలలపాటు పూర్తిస్థాయిలో శిక్షణ పొందేందుకు ముందుగా సెల్ ఫోన్ వాడకం తగ్గించాలని తెలిపారు. తొమ్మిది నెలల శిక్షణలో ఎటువంటి అశ్రద్ధ చేయకుండా ప్రతీరోజు 10 గంటలకు పైబడి చదవాలని, ఒక్కరోజు మానివేసినా చాలా ఇబ్బంది పడతారన్నారు.





ఈ శిక్షణకు ఎంపికైనవారు చాలా అదృష్టవంతులని, అదేవిధంగా ఈ ప్రాంతం నుండి సివిల్ సర్వీసెస్, గ్రూప్1,2 ఉద్యోగాలు పొంది ఈ ప్రాంతానికి, ప్రజలకు ఉపయోగపడే విధంగా ముందుకు సాగాలన్నారుఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ జనరల్ సి. హెచ్. శ్రీనివాసరావు, యూత్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ సుదీప్, గురుకులం ప్రిన్సిపాల్‌లు పార్వతి, శ్రీనివాసరావు, కె.గీతాంజలి, ఏటిడబ్ల్యూఓ రామ తులసి, ఫిజికల్ డైరెక్టర్ బాల రాజు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, శిక్షణకు ఎంపికైన గిరిజన యువతీయువకులు పాల్గొన్నారు.

## హౌసింగ్ ఛైర్మన్ గృహాన్ని ముట్టడించిన అంగన్‌వాడీలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె 16వ రోజు దీనిలో భాగంగా రాష్ట్ర మంత్రులతో జరిగిన చర్చలు విఫలం కావడంతో యూనియన్ల పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రుల గృహాలు ముట్టడించి నిరసనలు తెలిపే కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దాపురం నియోజకవర్గ అంగన్‌వాడీలు రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ మరియు పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు గృహాన్ని ముట్టడించి నిరసన తెలియజేశారు. తొలుత స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి సెంటర్ నుండి ప్రదర్శనగా అంగన్‌వాడీలు దొరబాబు గృహాన్ని చేరుకొగా వారిని పోలీసులు అడ్డగించడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ నాయకులు దాడి బేబి మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తుంగలోకి తొక్కారని, వెంటనే అంగన్‌వాడీల న్యాయమైన కొర్కెలను తీర్చాలని ఆమె డిమాండ్ చేశారు. 16 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి ఏమి పట్టనట్లు ఉందని, వెంటనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సీతారత్నం, అమల, నాగమణి, ఫాతిమా, ఎస్తేర్ రాణి, నాగరత్నం, కాలె దేవి, పద్మ, వరలక్ష్మీ, జె.కుమారి, స్నేహలత, సావిత్రితో పాటు అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు పంపిణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, ఉలిమేశ్వరం గ్రామంలో వికసిత్ భారత్ ప్రచార యాత్రలో భాగంగా బుధవారం సర్పంచ్ ఆకుల వరలక్ష్మీ అధ్యక్షతన మండల ఇఓ & పిఆర్‌డి కె.రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ & పిఆర్‌డి కె.రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు తోట వెంకట సర్వారాయుడు, కరెడ్ల దేవి మరియు బిజెపి నాయకులు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన వైస్‌ఛైర్మన్



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పురపాలక సంఘంలో బుధవారం పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ శంఖుస్థాపన చేశారు. దీనిలో భాగంగా స్థానిక 19వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో డ్రైన్‌ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కట్టా రాజాబాబు, సచివాలయాల కన్వీనర్ చింతా శ్రీనివాసరావు, వైసిపి నాయకులు ముమ్మన ప్రకాష్, దేవరకొండ రమేష్, మున్సిపల్ ఏఇ కృష్ణ జీవప్రసాద్, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా గడువు పెంపు- ఆర్డీఓ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల తుది జాబితా గడువును పెంచినట్లు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు పెద్దాపురం ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం తెలుపుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024, జనవరి 5వ తేదికి బదులుగా జనవరి 22వ తేదికి పొడిగించడం జరిగిందని, ఈ ఆర్వో తెలిపారు. అలాగే అభ్యంతరాల స్వీకరణ గడువును జనవరి 12 వరకు పొడిగించడంతో పాటు జనవరి 17లోగా అభ్యంతరాలను పరిష్కరించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జనవరి 22న ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందని ఈఆర్వో మరియు ఆర్డీఓ తెలిపారు.

## మోకాళ్ళపై మున్సిపల్ కార్మికులు నిరసన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పర్మినెంట్ చేయాలని, పండుగ సెలవులు, వారంతపు సెలవులు అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్, హెల్త్ అలవెన్స్‌లు ఇవ్వాలని, ఎపి మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా బుధవారం పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద కాంట్రాక్ట్ కార్మికులు మోకాళ్ళపై నిలుచుని నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెలో ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిరపురపు శ్రీనివాస్, వర్రే గిరిబాబు, బొప్ప శ్రీను, యాసలపు శ్రీకాంత్, రొంగల సురేష్, ఎం.అరుణ, శేఖర్, చాపల శ్రీను, సింగంపల్లి సింహాచలం, సురేష్, రాజేష్, గంటా రమణ, బాసిన భద్రరావు, గంగాభవాని, నీలాపు నూకరత్నం, వర్రే వెంకటలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఈ నెల 30వ తేదిన ఉదయం 11 గంటలకు, మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు కౌన్సిల్ బడ్జెట్ సమావేశం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించబడిందని, కమీషనర్ జె.సురేంద్ర తెలిపారు. అలాగే 11.30 గంటలకు కౌన్సిల్ సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించబడునని కమీషనర్ జె.సురేంద్ర తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, రెండవ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మీ సుబ్రహ్మణ్యేశ్వరరావుతో పాటు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొననున్నారని, కమీషనర్ తెలిపారు. కావున పురపాలక సంఘ వివిధ శాఖల విభాగాధిపతులు విధిగా హాజరు కావాలని, కమీషనర్ తెలిపారు.

## 37వ డివిజన్‌లో జనసేన 'సమాజానికి మీరే గౌరవం కావాలి మాకు మీ అనుభవం'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో కాకినాడ సిటిలోని సీనియర్ సిటిజన్స్‌ని వారి అనుభవ పాఠాలతో సూచనలు కోరుతూ సమాజానికి మీరే గౌరవం కావాలి మాకు మీ అనుభవం కార్యక్రమం చీకట్ల వాసు మరియు హైమావతిల ఆధ్వర్యంలో 37వ డివిజన్ పాత బస్ స్టాండు ప్రాంతంలో బుధవారం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ శ్రేణులు సీనియర్ సిటిజన్ ఓలేటి సత్తమ్మని వారి ఇండ్లకు వెళ్ళి కలుసుకుని వారియొక్క క్షేమ సమాచారం తెలుసుకున్నారు. వారిని కలిసి వారు స్వాతంత్ర్య పోరాటం దగ్గరనుండీ నేటి ప్రస్తుత పరిస్థితులను వాతావరణాన్ని చూసారంటూ అనుభవాన్ని జతచేస్తూ నేడు ప్రజల సంక్షేమంలోను, పాలనలోను తీసుకొనవలసిన ముఖ్యమైన నిర్ణయాలను మెరుగైన సూచనలతో జనసేన పార్టీని ముందుకు తీసుకువెళ్ళేందుకు తమ పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్‌కి లేఖ రూపంలో సూచించవలసినదిగా కోరుతూ వారికి పోస్టల్ కవరుని అందచేసి విజ్ఞప్తి చేసారు. ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సీనియర్ సిటిజన్స్ అంటే అస్సలు గౌరవంగానీ, మర్యాద గానీ లేవనీ, పెన్షన్ 3 వేల రూపాయలు చేస్తానని వాగ్దానం ఒక మోసం అని విమర్శించారు. ఆ ఇచ్చే పెన్షన్ కూడా నెల నెలా సమయానికి వేయట్లేదనీ ఈరకంగా సీనియర్ సిటిజన్స్‌ని నిర్లక్ష్యం చేయడం కేవలం పెన్షన్ తప్ప వారికంటూ వారి అనుభవానికీ వారి సేవలకీ ఎలాంటి గుర్తింపు ఇవ్వకపోవడాన్ని జనసేన పార్టీ ఖండిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మిరియాల హైమవతి, చీకట్ల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

**– అధికారులతో కమిషనర్ సమీక్ష**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ పింఛన్ కానుక పెంపుదలతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు వచ్చేనెల మూడవ తేదీన కాకినాడ విచ్చేస్తున్నందున అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయంలో ఆర్‌పీలు, ప్రత్యేకాధికారులతోను, నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ విభాగాధిపతులతో ఈ అంశంపై సమీక్షించారు. సామాజిక పింఛన్ పెంపు కార్యక్రమాన్ని స్థానిక రంగరాయ వైద్య కళాశాలలో సీఎం ప్రారంభిస్తారన్నారు. అలాగే ముత్తా గోపాలకృష్ణ వారధి, రాగిరెడ్డి కళాక్షేత్రం, స్కేటింగ్‌రింక్‌లను కూడా సీఎం ఆ రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారన్నారు. సీఎం సభకు పించన్‌దారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు హాజరయ్యేలా ఆయా డివిజన్ల ప్రత్యేకాధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపద్యంలో నగరపాలక సంస్థ తరుపున తీసుకోవలసిన చర్యలను, చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆయన అధికారులకు దిశ, నిర్దేశం చేశారు. ఆయా ప్రారంభోత్సవాలకు సంబంధించి పటిష్టవంతమైన ఏర్పాట్లు చేయాలన్నారు.సమావేశంలో నగరపాలకసంస్థ ఎస్ఈ సత్యకుమారి, కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, డీసీపీ హరిదాసు, ఏసీపీ నాగశాస్త్రులు, ఎంహెచ్‌వో డాక్టర్ పృధ్వీచరణ్, ఈఈలు మాధవి, వెంకట్రావు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, ఏవో శిరీష్, ఇతర అధికారులు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి తహసీల్దార్‌కి వినతిపత్రం

**– సి.ఐ.టి.యు.జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు, తమన్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో బుధవారం, వరరామచంద్రాపురం, మండలకేంద్రంలోని రేఖపల్లి నుండి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వరరామచంద్రాపురం, తహశీల్దార్ ఎన్ శ్రీధర్,కి సి.ఐ.టి.యు, నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా ర్యాలీ కార్యక్రమాన్ని, ఉద్దేశించి. సి.ఐ.టి.యు. జిల్లా సహాయ కార్యదర్శి పూణెం సత్యనారాయణ, మాట్లాడుతూ ఎంతో కాలంగా అపరిస్కృతంగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని, వారికి చాలీ చాలని, వేతనాలతో వారు అనేక ఇబ్బందులనుఎదుర్కొంటున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ అంగన్వాడి కార్యకర్తకు నెలకు వేతనం 26,000/- వేల రూపాయలు ఇవ్వాలని గ్రాడ్యుటీ కల్పించాలని, అంగన్వాడీ కేంద్రాలలో ఉన్నటువంటి "మినీ" అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా గుర్తించి వారికి పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, అనేక సమస్యలు వివరిస్తూ తహశీల్దార్ ఎన్ శ్రీధర్, కు వినతి పత్రాన్ని అందజేశారు.దీనిపై స్పందించిన తహశీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను తనవంతుగా జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని,హామీ ఇచ్చారు.అనంతరం ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సి.ఐ.టి.యు, జిల్లా నాయకులు నాగమణి, మండల కార్యదర్శి ముసురు రాజేశ్వరి,అంగన్వాడీలు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతిక సాయంతో ఉన్నత విద్యా ప్రమాణాలు సాదించాలి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోరి,జగనన్న విద్య కానుక,అమ్మ ఒడి తో పాటు సుమారు 30వేల విలువైన టాబ్ లు ఇస్తుందని,ఈ సాయం తో విద్యార్దులు తమ విద్యాప్రమాణాలు పెంచుకోవాలని సామర్లకోట మునిసిపల్ ఛైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణ మూర్తి పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ అధ్యక్షత న 8వ తరగతి విద్యార్థులకు టాబ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది.దీనికి ముఖ్య అతిథులు గా మునిసిపల్ ఛైర్పర్సన్ తో పాటు మున్సిపల్ కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యులు దవులూరి సుబ్బారావు పాల్గొన్నారు.ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయి కు చేర్చేది విద్య అని,నేటి పేరెంట్స్‌కి తమ పిల్లలే సంపద అని, వారి ప్రగతికి ప్రభుత్వ ప్రోత్సాహకాలు వినియోగించుకొని మంచి పొజిషన్లో స్థిరపడాలని దవులూరి సుబ్బారావు పేర్కొన్నారు.హెచ్ ఎం.సాయి రామకృష్ణ మాట్లాడుతూ తమ స్కూల్ లో 130 మంది 8 వ తరగతి విద్యార్థులకి సుమారు 39 లక్షల విలువైన కంటెంట్ తో కూడిన టాబ్ లు అందించారని, వీటినీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మున్సిపల్ సెంటరులో యుటిఎఫ్ పోరుబాట నినాదంతో ధర్నా



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్దాపురం మండల, పట్టణ శాఖలు మరియు సామర్లకోట మండల, పట్టణ శాఖలు ఆధ్వర్యంలో కోర్కెల కోసం కాదు – బకాయిల సాధనకై యుటిఎఫ్ పోరుబాట అనే నినాదంతో ధర్నా కార్యక్రమం బుధవారం సాయంత్రం 4 నుండి 10 గంటల వరకు సాగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పూర్వ కార్యదర్శి జి.ప్రభాకర వర్మ, రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారావు, జిల్లా కార్యదర్శి ఎం.ఎస్.సి.మూర్తిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి అధ్యక్షులుగా పెద్దాపురం మండలా ధ్యక్షులు సిహెచ్.కరుణాకర్, పట్టణ అధ్యక్షులు వి.జయరాజ్, సామర్లకోట యుటిఎఫ్ నాయకులు ఎం.బి.ఎస్.దేవి, ఎం.వీరమణిలు మాట్లాడుతూ పి.ఆర్.సి, డి.ఏ. ఏరియర్లు, కొత్త డిఎ ఏరియర్లు, పిఎఫ్ లోన్లు, ఎపిజిఎల్ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్లు, సరెండర్ లీవ్‌లు మొదలగు అంశాలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బి.కెనడి, పట్టణ ప్రధాన కార్యదర్శి వి.ఎన్.మధుకుమార్, సామర్లకోట మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.రాజా, మరియు పెద్దాపురం, సామర్లకోట పట్టణ శాఖల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
గురువారం
28 డిశంబర్ 2023



# గొల్లప్రోలు ఎస్ఐగా బాలాజీ



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు ఎస్సైగా బాలాజీని నియమిస్తూ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఎస్సై బాలాజీ బుధవారం గొల్లప్రోలు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. బాలాజీ గతంలో తుని, కాకినాడ,పెద్దాపురం, కిర్లంపూడి తదితర పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. ఇప్పటి వరకు గొల్లప్రోలు ఎస్ఐగా పని చేసిన వినయ్ ప్రతాప్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కాకినాడ విఆర్‌కు బదిలీ చేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే ధనలక్ష్మి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని రాజవొమ్మంగి పంచాయతీ బొరుగుపల్లి, వయ్యాడ,ముర్లావని పాలెం, శ్రీరామ్నగర్, శాంతినగర్ గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. ప్రజా సమస్యల విని తక్షణమే పరిష్కరించేలా అధికారులను ఆదేశించారు. పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ,సిహెచ్ సత్య చంద్ర రాణి, కనిగిరి గంగా దుర్గ, మిరియాల గని లక్ష్మి, సత్యవతి, కనిగిరి వీరబాబు,కుసరాజు, శాంతి కుమారి, చందర్రావు, మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు,తదితరులు ఉన్నారు. మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారు.

# నోడల్ అధికారులు ఎన్నికల విధి విధానాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలి

**- కలెక్టర్ డా.మాధవీలత**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించిన నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను పూర్తి స్థాయిలో అవగాహన చేసుకొని ఎన్నికల ప్రక్రియ కోసం సంసిద్దులు కావాలని జిల్లా కలెక్టర్ డా.కె. మాధవీలత స్పష్టం చేశారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారులు చేయాల్సిన విధి విధానాలపై కలెక్టర్ డా. మాధవీలత, ఇంచార్జి జేసీ, మున్సిపల్ కమీషనర్ దినేష్ కుమార్ తో కలసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. కె .మాధవీలత మాట్లాడుతూ 2024 నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల కోసం నియమించిన నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధుల, తదితర అంశాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి వుండాలన్నారు.

ఇందుకు సంబంధించిన టీమ్ బృంద సభ్యులకు అవగాహన కల్పించి సిద్ధం చేయాలన్నారు. మానవ వనరుల నిర్వహణ వ్యవస్థ లో నోడల్ ఆఫీసర్ గా జిల్లా ఆర్థిక శాస్త్రం మరియు గణాంక అధికారి మరియు జిల్లా ట్రెజరీ అధికారిని యమించడం జరిగిందన్నారు. వీరు జిల్లాలో మొత్తం మానవ వనరులను గుర్తించడం, వారి లభ్యత, వారి డేటాను పొందడం, బాధ్యత లపై విశ్లేషణ, నియామకాలు, పోలింగ్ సిబ్బంది యొక్క ర్యాండమైజేషన్, ఏర్పాట్లను అంచనా వేయడానికి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడానికి పూర్తి స్థాయిలో బాధ్యత వహించాల్సి




ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ నిర్వహణకు నోడల్ అధికారిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్/కే ఆర్ ఆర్ సి మరియు జిల్లా విద్యా అధికారి ఉంటారని వీరు ఎన్నికల సంబంధిత అధికారుక. సిబ్బంది సామర్థ్యం పెంపుదల మరియు శిక్షణ, శిక్షణా వేదిక ఏర్పాట్లు మరియు అన్ని లాజిస్టిక్స్, శిక్షణా సామగ్రి పంపిణీ శిక్షణ నిర్వహణకు సంబంధించిన బాధ్యత వహిస్తారన్నారు. మెటీరియల్ మేనేజ్‌మెంట్ నోడల్ ఆఫీసర్ గా డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, రాజమహేంద్రవరం వారిని నియమించామన్నారు. వీరు చట్టబద్ధమైన మరియు నాన్-స్టాట్యుటరీ ఫారమ్‌లు, చెరగని ఇంక్‌లు, బ్యాలెట్ పేపర్లు మరియు అన్ని ఇతర పోల్ మెటీరియల్స్ మొదలైనవి అంచనా వేయడానికి మరియు అవసరమైన అన్ని మెటీరియల్ లను సేకరించేందుకు ఏర్పాట్లు చేయడానికి బాధ్యత వహిస్తారన్నారు. రవాణా నిర్వహణ కోసం నోడల్ అధికారూలుగా ఆర్‌టిఓ, ఏపిఎస్ఆర్‌టిసి అధికారులు వ్యవహారిస్తా రన్నారు. ఎన్నికలు సంబంధించిన అన్ని రకాల రవాణా అవసరాల లభ్యతను చేకూర్చుతారన్నారు. కంప్యూటరై జేషన్, సైబర్ మరియు ఐటీ భద్రత కోసం నోడల్ అధికారిగా జిల్లా హౌసింగ్ అధికారి మరియు జిల్లా సహకార అధికారి ఉంటారన్నారు. జిల్లా ఎన్నిక అధికారి యొక్క వెబ్‌సైట్ యొక్క పనితీరు, స్థానిక వార్తలు/నవీకరణలతో వెబ్‌సైట్‌ను నవీకరించడం మొదలగునవి నిర్వహించాలన్నారు.

స్వీప్ (, ఓటు హక్కు నమోదు, వినియోగం) అవగాహన కోసం నోడల్ ఆఫీసర్ గా జిల్లా విద్యా అధికారి, డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, రాజమహేంద్రవరం, కొవ్వూరు నియమించామ న్నారు. జిల్లా స్వీప్ ప్లాన్, సర్వే, ఓటర్ల నమోదు మరియు వారి భాగస్వామ్యాన్ని పెంచడానికి మార్గాలకు సంబందించిన విధులు,లా అండ్ ఆర్డర్, విఎం మరియు సెక్యూరిటీ ప్లాన్ నోడల్ ఆఫీసర్‌గా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ , తూర్పు గోదావరి, రాజమహేంద్రవరం వారిని నియమించామని, రోజువారీ లా & ఆర్డర్ నివేదికలు, ప్రణాళిక తయారీ మరియు క్లిష్టమైన పోలింగ్ బూత్‌ను గుర్తించడం జిల్లా పోలీసులతో సమన్వయం కొరకు నియామకం, ఈవీఎం నిర్వహణ కోసం నోడల్ అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి, రాజమహేంద్రవరం వారిని నియమించామన్నారు.

## అన్నవరప్పాడు వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు



**పెరవలి,మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు డిసెంబర్ 27వ తేదీ బుధవారం గ్రామస్తులు,భక్తులు,శ్రీవారి సేవకులు, ఆలయ అర్చకులు సమక్షంలో పీవీ సుబ్రహ్మణ్యం వేలివెన్ను గ్రూపు దేవాలయ ములకార్య నిర్వాహణాధికారి వారి పర్యవేక్షణలో హుండీలు లెక్కింపు జరుపగా 28 రోజులకు రూపాయలు 3,71,746 ఆదాయం సమకూరినదిగతనెలకంటే సుమారు 80వేల రూపాయలు అదనంగా ఆదాయంసమకూరినది అని ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. వెండి బంగారము మరియు ఫారెన్ కరెన్సీ వచ్చి ఉండలేదు అన్నారు. ఈ కార్యక్రమంలోఅన్నవరప్పాడుగ్రామస్తులు,భక్తులు,శ్రీవారి సేవకులు, గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పరీక్షలు ప్రారంభం

**ఈనెల 27 నుండి జనవరి 3 వరకు పరీక్షలు**
**డిసెంబర్ 31, జనవరి1మినహా**
**జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు**

**శ్రీకాకుళం,(మేజర్‌న్యూస్):**ప్రశాంత వాతావరణంలో పరీక్షలు ప్రారంభమయ్యాయని జిల్లా రెవెన్యూ అధికారిఎం గణపతిరావు అన్నారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ.. ఎపిపిఎస్సి నిర్వహించే కంప్యూటర్ ఆధారితడిపార్ట్మెంటల్‌పరీక్షలు, పాలిటెక్నిక్ లెక్చరర్లపోస్టులపరీక్షలకుహాజరయ్యే వారు సమయపాలన పాటించి పరీక్షల నిర్వహణకు సహకరించాలన్నారు.డిపార్ట్మెంటల్ పరీక్షలు ఈనెల 27వ తేదీ నుండి జనవరి 3వ తేదీవరకు ఉదయం, సాయంత్రం 2పరీక్షాకేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నాయి అన్నారు.అయితే శివాని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో కేవలం బుధవారం మరియు శుక్రవారంమాత్రమే జరుగుతా యని వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో అన్ని రోజులు జరుగుతాయని తెలియ చేయుట జరిగింది.బుధవారం ఉదయం నిర్వహించిన పరీక్షలలో ఎచెర్ల మండలంలో శ్రీ శివాని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో శాఖా పరమైన పరీక్షలకు 97 హాజరు కావలసి ఉండగా 80 మంది హాజరయ్యారని 17మంది హాజరు కాలేదని, పరీక్షలకు వికలాంగ అభ్యర్థులు 3గురు హాజరు కావలసియండగా శతశాతం హాజరయ్యారు.అలాగే, శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీలో శాఖపరమైన పరీక్షలకు 100 మందిహాజరుకావలసిఉండగా,81మంది హాజరయ్యారన్నారు. 19 మంది హాజరు కాలేదన్నారు.అలాగే,మధ్యాహ్నం ఎచెర్ల మండలంలో శ్రీ శివాని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో శాఖపరమైన పరీక్షలకు 87 హాజరు కావలసి ఉండగా 68 మంది హాజరయ్యారని 19 మంది హాజరు కాలేదని, పరీక్షలకు వికలాంగ అభ్యర్థి ఒక్కరు హాజరు కావలసియండగా శాతశాతం హాజరయ్యారన్నారు. అలాగే, శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీలో శాఖపరమైన పరీక్షలకు 40 హాజరు కావలసి ఉండగా 31 మంది హాజరయ్యారని 09 మంది హాజరు కాలేదని డిఆర్ఓ వెల్లడించారు. కంప్యూటర్‌ఆధారితపరీక్షలు అయినటువంటి డిపార్ట్మెంటల్ పరీక్షలు ఈనెల 27వ తేది నుండి జనవరి 3 తేది వరకు (డిసెంబర్31,జనవరి1మినహా)మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్ల పోస్టులను జనవరి 4న నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పరీక్షలకు హాజరై అభ్యర్థులకు హాల్ టికెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు.

# ఢీ కొట్టుకున్న 4 వాహనాలు

**- ట్రాఫిక్‌కు అంతరాయం**




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట – కాకినాడ ప్రధాన రహదారిలో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద వరుసగా వెళుతున్న నాలుగు వాహనాలు ఒకదాని కొకటి ఢీ కొట్టు కున్నాయి. ఈ ప్రమాదంలో వాహనాలకు చెందిన డ్రైవర్ లకు స్వల్ప గాయాలు కాగా గంటల కొద్దీ ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం సురంపాలెం ఆదిత్య కళాశాల నుంచి బస్సులు కాకినాడకు వెళుతుండగా కళాశాల బస్సుకు ముందుగా వెళుతున్న వాహన అడ్డు తగలడంతో బస్సు డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశారు. దానితో బస్సు వెనకనే వస్తున్న కారును దాని వెనుక వస్తున్న మరో కళాశాల బస్సు ఢీ కొట్టింది. ఇలా ఉండగా కారును ఢీ కొట్టిన బస్సు వెనకనే రాజమహేంద్రవరం నుంచి కాకినాడ వస్తున్న ఆర్టీసీ నాన్ స్టాప్ బస్సు ఎదురుగా ఉన్న కళాశాల బస్సును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రెండు బస్సులు, ఒక కారు డ్రైవర్లకు స్వల్ప గాయాలయ్యాయి. వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

**-ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం :** ప్రమాదం కారణంగా కాకినాడ రోడ్డులో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. అదే సమయంలో కాకినాడ నుంచి సామర్లకోట పోలీస్ స్టేషన్ కు విధుల నిమిత్తం వెళుతున్న హెచ్ సీ నరసింహారావు ప్రమాద స్థలం వద్ద ఆగి ట్రాఫిక్ ను క్రమబద్దీక రించే విషయంలో సేవలను అందించారు. ఆయన అందించిన సమాచారం మేరకు పెద్దాపురం డిఎస్పీ లతా కుమారి, స్థానిక ట్రాఫిక్ ఎస్ ఐ అడపా గారగారావు లు ప్రమాద స్థలానికి చేరుకుని వాహనాల రాక పోకలను క్రమ బద్దీక రించారు. కాగా ప్రమాదం కారణంగా సుమారు గంటన్నర పాటు కాకినాడ రోడ్డులో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగింది.

# వరిసేద్యంలో అధిక దిగుబడి సాధించేందుకు సరైన సమయంలో

## పురుగు నివారణ చర్యలు పాటించాలి

**- ప్రధాన శాస్త్రవేత్త కోఆర్డినేటర్ డా.ఎమ్.నంద కిషోర్**





**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వరి పైరు ప్రస్తుతం నారుమడి దశ నుంచి నాట్లు పూర్తి చేసుకుని 20-25 రోజులు వయస్సులో ఉన్నందున కాండం తొలచు పురుగు నివారణకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడి సాధించ వచ్చునని ప్రధాన శాస్త్రవేత్త (కీటక విభాగం) మరియు కోఆర్డినేటర్, డా. ఎమ్. నంద కిషోర్ అన్నారు. బుధవారం ప్రధాన శాస్త్రవేత్త (కీటక విభాగం) మరియు కోఆర్డినేటర్, డా. ఎమ్. నంద కిషోర్ ఆధ్వర్యంలో కాతేరు. వెంకటనగరం, తోర్రేడు మరియు బొబ్బిలంక గ్రామాలలోని వరి పైరును పరిశీలన చేసి రైతులకు పంట దిగుబడి పై పలు సూచనలు చేయటం జరిగినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పైరు ప్రస్తుతం నారుమడి దశ నుంచి నాట్లు పూర్తి చేసుకుని 20-25 రోజులు వయస్సులో వున్నాందున రైతులు గత సంవత్సరం దాళ్వా వరి పంటను ను దృష్టి లో పెట్టుకుని కాండం తొలిచే పురుగు (మొగి పురుగు) ఎక్కువగా ఈ దాళ్వా వరి పంటను కూడా ఆశించే అవకాశం వున్నదని కాబట్టి రైతులు కాండం తొలచు పురుగు నివారణకు చర్యలు చేపట్టాలన్నారు.

**-నారుమడి దశలో..** ప్రతి సెంటు నారుమడికి కార్బోఫ్యురాన్ 3 జి. గుళికలు 160గ్రా. చొప్పున నారు తీయటానికి 7 రోజుల ముందు నారుమడిలో చల్లుకోవాన్నారు. గుళికలు చల్లేటప్పుడు నారుమడిలో పలుచగా నీరు ఉంచాలని, అదేవిధంగా గుళికలు వేసిన తర్వాత లోపల నీరు బయటకు వెళ్ళకుండా, బయట నీరు లోపలకి రాకుండా కట్టడి చేయాలన్నారు. గుళికలు వేయని పక్షములో మోనోక్రోటోఫాస్ 1.6 మీ. లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.0 మీ. లీ. లీటరు నీటికి చొప్పున కలిపి విత్తిన 10 మరియు 17 రోజులకు పిచికారీ చేయాలని సూచించారు.

**-నాటిన వరిలో :** ఈ కాండం తొలిచే పురుగు ఆకు చివరన గ్రుడ్ల సముదాయాన్ని పెడుతుంది కాబట్టి నాట్లు వేసే ముందర నారు కొసలను త్రుంచి నాటాలన్నారు. పురుగు ఆశించిన మొవ్వు ఆకు ఎండి పోయి కుళ్ళి పోతుందని దీని నివారాణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ లేదా ఎసిపేట్ 1.5 గ్రా. లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2.0 గ్రా. లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. లేని యెడల ఎకరానికి కార్బోఫ్యురాన్ 3 జి గుళికలు 10 కేజీలు లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4జి గుళికలు 8 కేజీలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4జి గుళికలు 4 కేజీలు ఎకరానికి చొప్పున 20 కిలోల పొడి ఇసుక తో కలిపి పొలంలో సమానంగా చల్లాలన్నారు. క్షేత్ర స్థాయి సందర్శన కార్యక్రమం లో వి.ఎ.ఎ.లు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో మైక్రోఫియస్టా -2023

**- విద్యార్థులు పరిశోధన రంగంపై ఆసక్తి చూపాలి - డాక్టర్ పి విజయనిర్మల**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో మైక్రోఫియస్టా-2023 సైన్స్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పెంపొందించి, విద్యార్థులను పరిశోధకులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రతి ఏట నిర్వహించే మైక్రోఫియస్టా-2023 సైన్స్ ఫెస్టివల్ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగింది. లూయిస్ పాశ్చర్ జన్మదినోత్సవ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి అకడమిక్ డైరెక్టర్ డా. బిఈవి ఎల్ నాయుడు అధ్యక్షత వహించగా, గౌరవ అతిథిగా ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, ముఖ్యఅతిథిగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి విజయనిర్మల విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థన గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా అభ్యసించినప్పుడే పరిపూర్ణం అవుతారని అన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో అధునాతన ప్రయోగశాలలు ఉన్నాయని, వాటిని చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ విధమైన భావవినమయానికి ఉపయోగపడతాయని అన్నారు. పరిశోధన మరియు ఆవిష్కరణలకు నగదు ప్రోత్సాహకాలను ఇస్తామని అన్నారు.

గౌరవ అతిథి డాక్టర్ సుగుణా రెడ్డి మైక్రోఫియస్టా ప్రాముఖ్యతను వివరించారు. ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నూతన కోర్సులను ప్రవేశ పెడుతూ, విద్యార్థులు సాంకేతికంగా, పరిశోధన రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మైక్రోఫియస్టా కార్యక్రమంలో పాల్గొన్న వివిధ కళాశాలల విద్యార్థులను అభినందించారు. ముఖ్యఅతిథి డాక్టర్ పి విజయ నిర్మల మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనా రంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను, పోస్టర్ ప్రజెంటేషన్ తిలకించి అభినందించారు. మైక్రోఫియస్టా న్యూస్ లెటర్ ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, మైండ్ గేమ్స్ వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మైక్రో బయాలజీ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి, జీవశాస్త్ర, సూక్ష్మజీవ శాస్త్ర విభాగాధిపతులు డాక్టర్ బి శ్రీను, వి అనిల్ మరియు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జగ్గంపేట నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కంచుకోట

**- జగ్గంపేటలో క్యాడరే లీడర్**
**- ఒమ్మి రఘురామ్**



జగ్గంపేట, **మేజర్ న్యూస్ :** వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు,కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలకు పార్టీ శ్రేణులు ఎవరూ ఆందోళన చెందనవసరం లేదన్నారు. జగ్గంపేట నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఎన్నికల ముందు అవసరార్థం కొంతమంది రావడం పార్టీ నుండి కార్యకర్తల నుండి లబ్దిపొంది పదవులు పొందడం తరువాత విమర్శించి వెళ్ళిపోవడం సర్వసాధారణ అయిపోయింది అని అయినా జగ్గంపేట లో వచ్చిన నాయకుల కన్నా క్యాడరే బలమైనదని అన్నారు.2024లో జగ్గంపేటలో విజయం సాధించి జగనన్నకు హ్యాట్రిక్ విజయం బహుమతిగా అందిస్తామని అన్నారు. త్వరలేనే పార్టీ కార్యకర్తల, అభిమానుల సమావేశం ఏర్పాటు చేస్తామని అందరూ పాల్గొని జగ్గంపేటలో క్యాడర్ బలం ఏమిటో ప్రతిపక్షాలకు తెలియచెపుదాం అన్నారు.

# రాజవొమ్మంగి ఎంపీడీవోగా ఎం విజయ రంగారావు

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి ఎంపీడీవోగా ఎం విజయ రంగారావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన ఎల్ యాదగిరి ఈశ్వరరావు బదిలీపై వై రామవరం వెళ్ళినట్లు విజయ రంగారావు తెలిపారు.

# 'కలశం' క్యాలెండర్ ఆవిష్కరణ




**అమలాపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ అసోసియేషన్ ఆఫ్ లైసెన్సుడ్ ఆర్కిటెక్చర్ సర్వేర్ ఇంజనీర్ మెంబర్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో కలశం క్యాలెండర్ ఆవిష్కరణ బుధవారం జరిగింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఈదరపల్లి హెటల్ సత్కార్ నందు రాష్ట్ర వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ లైసెన్సుడ్ ఆర్కిటెక్చర్ సర్వేర్ ఇంజనీర్ మెంబర్స్ వా ఎల్ టి పి మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కోనసీమ అసోసియేషన్ ఆఫ్ లైసెన్సుడ్ ఆర్కిటెక్చర్ సర్వేర్ ఇంజనీర్ మెంబర్స్ వెల్ఫేర్ (కలశం) అసోసియేషన్ అమలాపురం లైసెన్సు టెక్నికల్ పర్సన్స్ ఆధ్వర్యంలో అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్పర్సన్ జి డేవిడ్ రాజ్ చేతుల మీదుగా జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్రమానికి సహకరించిన అల్ట్రాటెక్ సిమెంట్ మరియు కలశం క్యాలెండర్‌కు స్పాన్సర్స్ వారి ప్రోడక్ట్ గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్పర్సన్ ఎన్.అమరయ్య, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ ఉమామహేశ్వర రావు, అమలాపురం పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ బాలసుబ్రమణ్యం, రాష్ట్ర అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె.విజయ్ కుమార్ కృష్ణ, రాష్ట్ర ఈసీ మెంబర్స్ ఎన్.ఎన్.వి.ఎస్.ఎస్. మూర్తి, కలశం గౌరవ సలహాదారు వి.కృష్ణంరాజు, కలశం జిల్లా అధ్యక్షులు వై.దొరబాబు, అమలాపురం అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.కృష్ణమోహన్, రాజమహేంద్రవరం అసోసియేషన్ ప్రెసిడెంట్ సాయిబాబా, కాకినాడ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.రాజా అదేవిధంగా కోనసీమ జిల్లా నలుమూలల నుండి లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ కార్యక్రమానికి హాజరవడం జరిగింది.

# "ఆడుదాం ఆంధ్రా"ను పండుగలా నిర్వహించాలి

**- 1 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశకు శ్రీకారం**
**- జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్**

**శ్రీకాకుళం,మేజర్‌న్యూస్ :**ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అన్ని చోట్లా పండుగ వాతావరణంలో నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. బుధవారం ఉదయం ఆయన జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, వైద్య ఆరోగ్య అధికారులు, ఇతర ఉన్నతాధికారులతో ఆడుదాం ఆంధ్ర, జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ కార్యక్రమాలపై టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. జిల్లాలో 364 సచివాలయాల పరిధిలో అన్ని చోట్లా క్రీడలు మొదలు కావాలని, మొత్తం 1243 మ్యాచ్ లను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని, నూటికి నూరు శాతం ఫలితాలను రాబట్టాలని ఆదేశించారు. అన్ని చోట్లా ప్రేక్షకుల హాజరు కూడా నమోదు చేయాలని, మ్యాచ్ ఆరంభానికి ముందు, ఫలితం తేలిన తర్వాత తప్పనిసరిగా ఆన్లైన్ చేయాలని స్పష్టం చేశారు. ఆడుదాం ఆంధ్రకు ఎలాంటి బడ్జెట్ కొరత లేదని అన్ని సచివాలయాలకు అవసరమైన నిధులను జమ చేయడం పూర్తయిందని చెప్పారు.

జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ మాట్లాడుతూ.. క్రీడలు నిర్వహిస్తున్న మైదానాల్లో క్రీడాకారులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, వాటి ఫోటోలను కూడా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని సూచించారు.అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ గురించి మాట్లాడుతూ 2024 జనవరి 1 నుండి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్ల భాగస్వామ్యంతో సచివాలయాల వారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు. శిబిరం పేరు, వైద్యుల పేర్లతో జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ రిఫరల్ సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ఆర్ వెంకట్రామన్, డిఎస్‌డిఓ కే.శ్రీధర్, సెట్ శ్రీ సీఈవో ప్రసాదరావు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, డీఈవో వెంకటేశ్వర రావు, డిఎంహెచ్ఓ బి.మీనాక్షి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ప్రకాశ రావు తదితరులు ఉన్నారు.